తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
30 అక్టోబర్ 2025
పేజీలు : 08
Follow :

# వరంగల్ నగరం జలమయం

- వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు
- లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీరు
- అప్రమత్తంగా ఉన్న అధికార యంత్రాంగం
- సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- వరంగల్, హనుమకొండ జిల్లాలను రెడ్ అలర్ట్ గా ప్రకటించిన వాతావరణ శాఖ



వరంగల్ బ్యూరో అక్టోబర్ 29 (జనం సాక్షి) : మొంతతుఫాన్ ప్రభావంతో వరంగల్ నగరంలో భారీగా కురిసిన వర్షానికి నగరంలోని ప్రధాన రహదారులతో పాటు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. జనజీవనం స్తంభించిపోయింది. పాఠశాలలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారు. ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్లన్నీ నీళ్లతో నిండడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాతావరణ శాఖ వరంగల్ హనుమకొండ జిల్లాలను రెడ్ అలర్ట్‌గా ప్రకటించింది.

వార్త మెయిన్ 7లో

## వర్షాలతో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి



- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, భూపాలపల్లి, మహదేవ్‌పూర్ డివిజన్‌ల ఇరిగేషన్ అధికారులు, వ్యవసాయ శాఖ, జిల్లా వైద్యాధికారి, ఆసుపత్రుల సమన్వయ అధికారి, విద్యుత్, విద్యా, ప్రణాళిక, సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, నదులు, వాగుల్లో పెరుగుతున్న వరద ప్రవాహాల దృష్ట్యా అత్యవసర చర్యలు, సహాయక చర్యలు, ప్రమాద నివారణ చర్యలపై సూచనలు జారీ చేశారు. జిల్లాలోని వాగులు, వంతెనలు, లోతట్టు ప్రాంతాలు, ప్రమాద సూచన కేంద్రాలపై నిరంతర నిఘా పెట్టాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు, పునరావాస ఏర్పాట్లు చేయాలని సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికలను వెంటనే రైతులకు, ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర సేవల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్, రోడ్లు, త్రాగునీరు, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రానున్న రెండు రోజులు మొంథా తుఫాను ప్రభావంతో భారీవర్షాలు కురిసే అవకాశముండడంతో ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చాలా అవసరమైతే తప్ప ప్రజలు ఇంటి నుండి బయటకు వెళ్లకూడదని, పొంగుతున్న వాగులు, నదులు, చెరువులను దర్శించడానికి వెళ్లొద్దని, చెరువుల బండల పరిరక్షణకు స్థానిక శాఖలు చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారులపై నీరు ప్రవహించే ప్రాంతాల్లో బారికేడింగ్ ఏర్పాటు చేసి రాకపోకలు నియంత్రించాలని, మిగతా 8లో..

## వర్షాల దృష్ట్యా ప్రజలు, రైతులు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..
- తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి..
- భారీ వర్షాల దృష్ట్యా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ప్రకటించిన కలెక్టర్..



వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 29 **(జనంసాక్షి):** వాతావరణ శాఖ జిల్లా కు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో క్షేత్ర స్థాయి లో అధికారులు అప్రమత్తంగా ఉంటూ రైతులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ నుండి కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదనవు కలెక్టర్, జిల్లా, మండల స్థాయి అధికారులు, తహసిల్దార్లతో టెలి కాన్ఫెరెన్స్ నిర్వహించి జిల్లాలోని అన్ని మండలాల్లో పరిస్థితులను సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల... రైతులకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డి ఆర్డీ ఓ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాల కారణంగా అత్యవసర సహాయార్థం ప్రజల కొరకు వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ 1800 425 3424 టోల్ ఫ్రీ నెంబర్ కు 9154252936 మొబైల్ నంబర్ కు, అదేవిధంగా వరంగల్ పట్టణానికి సంబంధించి జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయం లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ 1800 425 1980 టోల్ ఫ్రీ నెంబర్ కు 9701999676 నెంబర్లకు మిగతా 8లో..

## తుఫాను ప్రభావంతో రైతన్నలు విలవిల

- భారీ ఈదురు గాలి, వానలతో నెలకొరుగుతున్న వరి,
- మిర్చి పంటలు...
- తమను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతన్నల వేడుకోలు...



**మంగపేట అక్టోబర్ 29(జనంసాక్షి)** : 'మొంథా' తుఫాను ప్రభావంతో గత రెండు రోజులుగా భారీగా వీస్తున్న ఈదురు గాలులు, వర్షాలకు సైతం ఆరుగాలం కష్టించి కంటిపాపలా కాపాడుకుంటున్న వరి, మిర్చి పంటలు ఒక్కసారిగా గాలి వానలతో నేలకొరుగుతుంటే తీవ్ర మనస్థాపానికి గురవుతున్నామంటూ రైతన్నలు తమ ఆవేదనలను వ్యక్తపరుస్తున్నారు. తాము చేసే వ్యవసాయసాగులో నష్టాల బాట తప్పడం లేదంటూ చేతికి అంది వచ్చే సమయంలో పంట నేలకొరిగి పంట నష్టం జరుగుతుందని కన్నీరు మున్నీరయ్యారు.

## మహిళా సంఘాలలో సిఏ చేతివాటం

- మహిళా సంఘం లో రుణం కావాలంటే చెయ్యి తడపాల్సిందే..
- బ్యాంకు లింకేజీ రుణం మంజూరు అయితే కమిషన్ చెల్లించాల్సిందే..
- స్వాహా అయిన కొంత సొమ్ము.....మహిళా సంఘాల పై భారం..
- సొమ్ము చెల్లించుటకు డెడ్ లైన్ పెట్టిన అధికారులు



**ములుగు/వెంకటాపూర్,అక్టోబర్29(జనం సాక్షి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లోని మహిళా సంఘాల నిర్వహణను చూసే ఓ గ్రామ సిఏ అక్రమాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. దీనిపై జనం సాక్షి ఆరా తీయగా సదరు సిఏ మహిళా గ్రూపు సభ్యుల నుండి నెల,నెలా వసూలు చేసిన రుణముత్తాలను సదరు ఖాతాలలో జమ చేయలేదని ఆరోపణలు విన వస్తున్నాయి. దీనిపై గత నెల రోజుల క్రితం వెంకటాపూర్ మండల మండల సమాఖ్యకు చెందిన సి.సి, ఏపిఎం అధికారులు ఆడిట్ నిర్వహించగా సుమారు 30 లక్షల రూపాయల లోటు కనిపించినట్లు వినికిడి. దీనిపై సదరు సీఏను అధికారులు వివరణ కోరగా బ్యాంకులో జమ కావలసిన రుణ మొత్తం గ్రామంలోని మహిళా గ్రూపు సభ్యుల వద్దనే ఉన్నట్లు సమాధానం దాటవేశారని సమాచారం. సిఏ వివరణ పై సంతృప్తి చెందని సమాఖ్యాధికారులు పక్షం రోజుల తర్వాత గ్రామంలో మహిళా సంఘాల లీడర్లు, సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళా సంఘాల సభ్యులు కొంతమంది సీఏ పై పలు ఆరోపణలు చేశారు. స్త్రీనిధి, మైక్రో, బ్యాంకు లింకేజీ రుణాలను మహిళా సంఘం సభ్యులకు ఇప్పించే సమయంలో సదరు సీఏ లక్షకు పదివేల రూపాయలు కమిషన్ తీసుకుంటుందని సభ్యులు అధికారులకు తెలిపారు. కొంతమంది మహిళ సంఘం సభ్యుల నుండి అధిక వడ్డీలు వసూలు చేసినట్లు గ్రూపు సభ్యులు అధికారులకు వివరించినట్లు సమాచారం. మరికొందరు మహిళా మిగతా 8లో..

## డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు స్థల పరిశీలన

**బోథ్, అక్టోబర్ 29(జనంసాక్షి):** బోథ్ పట్టణ కేంద్రంలోని డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు మండల నాయకులు బుధవారం బోథ్ విడిసి భవనాన్ని పరిశీలించారు అలాగే ఫ్రెండ్స్ క్లబ్ స్థలాన్ని కూడా పరిశీలించి అనువైన స్థలాన్ని ఎంపిక చేసి పనులు ప్రారంభించే విధంగా చూస్తామన్నారు.కార్యక్రమంలో విడిసి ఛైర్మన్ పోతన్న,రమాకాంత్, సురేష్,రాజు, గొర్ల రాజు,రమేష్ రెడ్డి,దివాకర్ రెడ్డి,సాయినాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కంది శ్రీనివాస రెడ్డికి మాజీ కేంద్ర మంత్రి పరామర్శ



**ఆదిలాబాద్ ప్రతినిధి. (జనంసాక్షి):**ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డిని, ఆయన బావమరిది కుటుంబ సభ్యులను బుధవారం మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల చారి పరామర్శిం చారు. గత ఆదివారం కంది శ్రీనివాస రెడ్డి బావమరిది గడ్డం అఖిల్ రెడ్డి గుండె పోటుతో మృతిచెందడంతో బేల మండలం సిర్సన్న గ్రామంలో వారి నివాసంలో కంది శ్రీనివాస రెడ్డిని కలిసారు. అఖిల్ రెడ్డి చిత్ర పటంవద్ద పుష్పాంజలి ఘటించి సంతాపం ప్రకటించారు. అఖిల్ మరణంవారి కుటుం బానికి తీరని లోటని చిన్నవయసులో మృతి చెందడం చాలా బాధా కరమన్నారు. కంది శ్రీనివాస రెడ్డితో పాటు అఖిల్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు.ఆయనతో పాటు నాయకులు గిమ్మ సంతోష్‌రావు, కొండ గంగాధర్ ,రావుల సోమన్న యాదవ్ పాల్గొన్నారు.

## మత్తులో పడితే జీవితాలు చిత్తు




**బోథ్, అక్టోబర్ 29 (జనంసాక్షి):** తాత్కాలిక ఆనందం కోసం సరదాగా ప్రారంభమయ్యే మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తులను బానిసలుగా మార్చేస్తుంది అని వాగ్దేవి కళాశాల విద్యార్థులు బుధవారం రెండోవ రోజు జాతీయ సేవ పథకంలో భాగంగా కంటేగాం,బాబేరాతండా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.. ఈ సందర్భంగా గ్రామస్థులకు మత్తు పదార్థం మద్యం వాటి వల్ల కలిగే అనర్థాలను వివరించారు.అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామస్తులు ప్రతి ఒకరు మొక్కలు నాటి పచ్చదనని పెంపొందించాలని సందేశాన్ని అందించారు.పెరుగుతున్న కాలుష్యం దృశ్య మొక్కల అవశ్యకతను వివరించి ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్,ప్రోగ్రామ్ అధికారి కార్తీక్,సతీష్, సురేష్ విధ్యార్థులు పాల్గొన్నారు.

## వర్షానికి నేలమట్టమైన వరి పంట

### ఆందోళన చెందుతున్న మహిళ రైతు



**ఆత్మకూరు, అక్టోబర్ 29 (జనంసాక్షి):** బుధవారం కురిసిన వర్షానికి నేలమట్టమైన వరి పంట హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామానికి చెందిన మహిళ రైతు నర్సా బాయ్ వరి పంట వర్షానికి పూర్తిగా నేలమట్టం అయ్యింది. తమ పొలం వద్ద పాడైన పంటను చూపిస్తూ మహిళా రైతు నర్సా బాయి కన్నీటి పర్యంతమయ్యారు. ఎన్నో కష్టాలు పడి వేసిన పంట వర్షం కారణంగా చేతికి వచ్చే సమయానికి వరి పంట పాడైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **తహసీల్దార్ దిలావర్ మహమ్మద్ అభిద్ అలీ, ఎంపీడీవో వెంకట శివానంద్, ఎస్సై రాజేష్ రెడ్డి**

**చెన్నారావుపేట, అక్టోబర్ 29(జనంసాక్షి):** రానున్న 24 గంటలు మెంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కాస్త అతిభారీ వర్షాలుగా మారే అవకాశం ఉనందున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెన్నారావుపేట మండల తహసీల్దార్ దిలావర్ మహమ్మద్ అభిద్ అలీ, ఎంపీడీవో వెంకట శివానంద్, ఎస్ఐ రాజేష్ రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వాహన దారులు, రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదన్నారు.విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ బోర్డులు ముట్టుకోకూడదని తెలిపారు. అలాగే చలి తీవ్రత ఎక్కువగా ఉండటం మూలంగా చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కురుస్తున్న వర్షాల కారణంగా వర్షపు నీళ్ళు రోడ్లపై ప్రవహిస్తున్నాయని మ్యాన్ హెరీల్లు, డ్రైనేజీలను గుర్తించి జాగ్రత్తలు పాటిస్తూ దాటాలన్నారు. అతి భారీ వర్షాల వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున అత్యవసరమైతేనే తప్ప బయటకి రాకూడదని సూచించారు. చెరువులు, కుంటలు నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహించినప్పుడు వాటిని దాటే సాహసం చేయరాదని సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదలకు గురి కావద్దని తెలిపారు. అలాగే పాడుబడ్డ ఇళ్లలో నివసించరాదని బావుల వద్ద జాగ్రత్త వహించాలని తెలిపారు. వర్షం కారణంగా ప్రయాణ సమయంలో వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నం దున వాహన దారులు పరిమిత వేగంతో వెళ్లాలని కోరారు. సాధ్యమైనంత వరకు అత్యవసర సమయాలలో తప్ప మిగిలిన సమయాల్లో బయటకు రాకుండా ఉండడానికి ప్రయత్నించవలసిందిగా సూచించారు.



ప్రమాదాలు వాటిల్లకుం డా పోలీస్ వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మల్హర్,అక్టోబర్ 29 (జనంసాక్షి):** ప్రజలకు హమీల ఆశ చూపి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.ఇంకా ఎన్నేళ్లయినా గవే ఆశలు చూపు తారే తప్ప ఏ ఒక్కటి నెరవేర్చరని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని పట్టణంలోని రాజగృహాలో బుధవారం మల్హర్ మండలం అన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాసర్ల రాజయ్య, మాజీ సైనికుడు భనోత్ రాజు కుమార్ (డిల్లీరాజు), లావుద్య రాణా సింగ్, ఇంజపూరి కుమార్ యాదవ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధరంసోత్ లక్ష్మణ్ నాయక్, నాంసాని కుమార్ యాదవ్, పెద్ద ఎత్తున సుమారు వంద మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామశాఖ, యూత్ కాంగ్రెస్, సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 24నెలల కాలంలో కాంగ్రెస్ పనితీరును ప్రజలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన కేసీఆర్ అప్పు చేసైనా పప్పు కూడు పెట్టిండని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అప్పులు చేసి ఢిల్లీకి మూటలు మోసుకుపోతుందని అన్నారు. రైతులు రైతుబంధు, రైతుబీమా, బోనస్ ఏదని అడుగుతుంటే అవమానాలకు గురవుతున్నారని ఆయన అన్నారు.అన్‌సాన్‌పల్లి వాసుల్లో చైతన్యం వచ్చిందని, తూర్పు నుంచే ఉద్యమంలా మొదలైందన్నారు.ఇటీవలనే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి చేరిన సింగిల్ విండో డైరెక్టర్



రాజబాబు సైతం తిరిగి బీఆర్ఎస్‌లోకి రావడం జరిగిందని, అయితే పాత వాళ్లు కొత్త వాళ్లను కలుపుకుని రావడం శుభసూచికమని, ఇదే స్పూర్తితో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, మాజీ జడ్పిటిసి గోనే శ్రీనివాస్ రావు, మాజీ మంథని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుట్టపాక శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యల రాజేందర్,తాడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షులు అన్నమనేని మధుసూదన్ రావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

**ఏటూరునాగారం,అక్టోబర్ 29 (జనంసాక్షి) :** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల ప్రజల అభివృద్ధి కోసం నూతన సీసీ రోడ్ల మంజూరుకు కృషి చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, రోడ్లు , భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి ధనసరి అనసూయ సీతక్క చిత్రపటాలకు బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షిరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఏటూరు నాగారం మండలానికి 8 కోట్ల ఐదు లక్షల సిఆర్ఆర్ జనరల్ ఫండ్ 805 లక్షలు, 161 సిసి రోడ్ల కొరకు నిధులు మంజూరు చేశారని, దీంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు. రవాణా ద్వారా ఆర్థిక, వ్యాపార వాణిజ్య, సామాజిక సమైక్యత, రవాణా సౌకర్యం, ప్రజలకు ప్రయాణం సులభ తరం అవుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రోడ్స్ సదుపాయం కల్పించిన మంత్రి సీతక్క కు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వరుస ఉద్యోగ నోటిఫికేషన్‌లతో నిరుద్యోగ సమస్యను తగ్గిస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ములుగు జిల్లా మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,



జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగ రావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మాజీ జడ్పీటీసీ ,జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు ఎండీ వలియాభి-సలీం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండారి లక్కీ, శివాలయం ఛైర్మన్ మాడుగురి ప్రసాద్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్ కుమార్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం, మండల బీసీ సెల్ అధ్యక్షులు కుదురుపాక శ్రీనివాస్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గికూరు భాగ్య, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు రాధికా, మండల మహిళా అధ్యక్షురాలు అరుణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజురీయింబర్స్మెంట్ వెంటనే మాజూరు చేయాలి

## బిఆర్ఎస్వీ జిల్లా నాయకులు కొల్లోజు దిలీప్ కుమార్



**భూపాలపల్లి, అక్టోబర్ 29 (జనంసాక్షి):** పెండింగ్లో ఉన్న రూ.900 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బాకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్వీ జిల్లా నాయకులు కొల్లోజు దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులతో కలెక్టరెట్ ముందు దర్న చేసి కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన బిఆర్ఎస్వీ విద్యార్థి నాయకులు. ఈ సందర్బంగా దిలీప్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్ద పెట్టుకొని, విద్యావ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నారన్నారు. విద్యాశాఖకు సరైన మంత్రి లేకపోవడం వల్ల అనేక సమస్యలు విద్యారంగంలో నెలకొన్నాయన్నారు. గడిచిన 22 నెలలు గా రాష్టం లో ని విద్యాసంస్థలకు ఫీజు రియాంబర్ మెంట్స్ విడు దల చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఫీజురీయింబర్స్మెంట్ కాకపోవడం వల్ల పై చదువులకు వెళ్ళడానికి విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ పనులు చేసిన తమ మంత్రులకు బిల్లులు క్లియర్ చేసింది. కానీ విద్యాసంస్థ యాజమాన్యంలకు మాత్రం ఫీజురీయింబర్స్మెంట్ బిల్లులు క్లియర్ చేయలేకపోయారు. పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు ప్రభుత్వం విడుదల చేసే వరకు మా పోరాటం ఆగదు అని ప్రభుత్వాని డిమాండ్ చేసారు. విద్యా సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులకు కాలేజ్ యాజమాన్యాలు ఒరిజినల్ సర్టిఫికేట్స్ ఇవ్వాలంటే విద్యార్థులు, వారి పూర్తి ఫీజు చెల్లిస్తేనే ఇస్తామని కాలేజీ యాజమాన్యాలు షరతులు పెడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో విద్యార్థుల కుటుంబాలు ఫీజు లు చెల్లించడానికి నగలు తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి ఫీజులు కడుతున్నారన్నారు. విద్యాశాఖ వ్యవస్థను స్వయంగా చూస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోకపోవడం వల్లనే ప్రైవేట్ కాలేజ్ వ్యవస్థ కుప్పకూలిపోతుందాన్నారు .కళాశాలాల్లో పనిచేసే అధ్యాపాకులు సిబ్బందికి జీతాలు లేక వారి కుటుంబాలు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడు తున్నరన్నారు. కాలేజీ ల యాజమాన్యలు బంద్ చేస్తామని ప్రకటిస్తే దసరా కు రూ. 600 కోట్లు విడుదల చేస్తామన్నా సర్కార్ దీపావళి పండుగ వెల్లిన కూడ రూపాయి విడుదల చేయలేదని ప్రభుత్వాని విమర్శించారు. విద్యార్థుల ఫీజు రియంబర్ మెంట్స్ విడు దల చేసేవరకు విద్యార్థుల పక్షాన భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం పోరాటం చేస్తుందని దిలీప్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వి జిల్లా నాయకులు అమృత అశోక్ కురుమ, బానోత్ మహేష్, గుర్రం సృశ్రీత్, కొమ్ము దేవేందర్ , భూక్యా హరీష్, బానోత్ మహేష్, ఉల్లి మోహన్, పుట్టపాక నర్సిహా, లావాడియా అధీష్, విద్యార్థి నాయకులు,వివిధ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అలంకరణలో శ్రీ సిద్దేశ్వర స్వామి



**చెన్నారావుపేట, అక్టోబర్ 29 (జనంసాక్షి):** ప్రత్యేక అలంకరణలో శ్రీ సిద్దే శ్వర స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. కార్తీకమాసం బుధవారం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో శ్రీ సిద్దేశ్వర స్వామిని ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, సాయి శాస్త్రి, గణేష్ శాస్త్రిలు ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా అభిషేక పూజలను నిర్వ హించారు. అనంతరం భక్తులు పాల్గొని శ్రీ సిద్దేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు.

# వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో జాతీయ సదస్సు



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 29 (జనంసాక్షి) :** వరంగల్ నగర సమీపంలోని బొల్లి కుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులపాటు ఐఈఈఈ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సదస్సు మొట్టమొదటిసారి నిర్వహిస్తున్నారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్, సంచాలకులు ప్రొఫెసర్ సయ్యద్ ముస్తాక్ అహ్మద్ బుధవారం కళాశాలలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సదస్సులో దేశ విదేశాల నుండి 846 మంది కొత్త ఆవిష్క రణల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు వీటిలో 256 దరఖాస్తులు ఎంపిక అయినట్లు వివరించారు. కొత్త కొత్త ఆవిష్కరణలతో ఈ సదస్సులో పిపిటి నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణను చూసి విని విజయవంతం చేయాలని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చందుపట్ల దేవేందర్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో విభాగ అధిపతులు డాక్టర్ షర్మిల, డాక్టర్ మనోహర్, డాక్టర్ మహిపాల్, డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సైకిల్ రైడర్స్‌లో జోష్ నింపిన పోలీస్ కమిషనర్




**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 29 (జనంసాక్షి) :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని నిర్వహించిన సైకిల్ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తో పాటు, యువత, విద్యార్థులు,చిన్నారులు, వృద్దులు,పోలీసులు ఉత్సహంగా పాల్గోన్నారు. ఈ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్‌తో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ తో పాటు చాహాత్ బాజ్ పాయి, ఎన్.డి.పి సి.ఎల్ సి యం డి వరుణ్ రెడ్డి, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ పాల్గొన్న ఈ ర్యాలీ కి అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్ పచ్చా జెండా ఉపి ఈ సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి అంబేద్కర్ సెంటర్, ఆదాలత్ సెంటర్, హన్మకొండ కలెక్టర్ కార్యాలయం నుండి తిరిగి ఇదే మార్గం నుండి నక్కలగుట్ట మీదగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్నారు. ఈ ర్యాలీ వరంగల్ పోలీస్ కమిషనర్ సైకిలింగ్ రైడర్స్‌తో కల్సి పోలీస్ అమర వీరులకు జోహర్లు నినాదాలు చేస్తు రైడర్స్ ను ఉత్సహపర్చారు. అనంతరం ఈ సైకిల్ ర్యాలీ పాల్గోన్న సైకిల్ రైడర్లకు పోలీస్ అధికారుల చేతుల మీదుగా సర్టిఫికేట్లను ప్రధానం చేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి రోజు సైకిలింగ్ చేయడం ద్వారా మరింత ఆరోగ్యంగా వుండటంతో పాటు, రోజంతా ఉత్సహంగా తమ విధుల్లో రాణించవచ్చని, ప్రతి ఒక్కరు సైకిలింగ్ కోసం కొద్ది సమయాన్ని కేటాయించడం ద్వారా ఆరోగ్య సమస్యలు దూరం కావచ్చని, అలాగే పోలీస్ అమరవీరులను స్మరిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీలో పాల్గోన్న ప్రతి ఒక్కరికి పోలీస్ అమరవీరుల కుటుంబాలతో పాటు, పోలీసుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్, ఎన్.డి.పి సి.ఎల్ సి యండి మాట్లాడుతూ నిత్యం సైకిలింగ్ చేయడం మన ఆరోగ్యాన్నిపరిరక్షించుకోవచ్చుని,సైకిలింగ్ చేయడం రోజు వారి అలవాటుగా మార్చు కోవాలని తెలిపారు.ఈ ర్యాలీలో అదనపు డిసిపిలు, ప్రభాకర్, బాలస్వామి, ఏ ఎస్పీ శుభం, ఏసిపిలు జితేందర్ రెడ్డి, నర్సింహా రావు, అనంతయ్య, నాగయ్య, సత్యనారాయణ, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఏ.జే పెడల్స్ యాజమాన్యం, ట్రైసిటి సైకిల్ రైడర్స్, పబ్లిక్ గార్డెన్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నిట్ కళాశాల విద్యార్థులతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# నిలదీస్తే కేసులు,నిరసిస్తే అరెస్టుల

## మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్



**బోథ్, అక్టోబర్ 29 (జనంసాక్షి):** రెండేళ్ల పాలనలో రాష్ట్రమంతా తీవ్ర నిర్బంధం అవుతుంది అని,అన్ని వర్గాలపై అణిచివేత పెరిగింది అని ప్రభుత్వాన్ని ఎవరు ప్రశ్నించిన కేసులు నిత్యకృత్యం అయ్యాయి అని బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు..బుధవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం సొనల మండల కేంద్రంలోని రైతుల తరుపున మొక్క జొన్న, సోయా పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిరసిస్తే రైతులు,బిఆర్ఎస్ నాయకుల పై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయడం సరికాదని దీన్నినీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు..తాము పండి ంచిన పంటను కొనుగోళ్లు చేయాలన్నారు. లేనియెడల ఇట్టి కేసులకు భయ పడేది లేదని ప్రజాస్వామ్యంలో ప్రజలు ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిది అన్నారు. ప్రభుత్వానికి నిరసనగా గురువారం సొనల బంద్ చేపడతామన్నారు.కార్యక్రమంలో నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# సింగరేణి జిఎంపై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి



భూపాలపల్లి, అక్టోబర్ 29 (జనంసాక్షి): భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ వారు సింగరేణి భూపాలపల్లి ప్రాంత జనరల్ మేనేజర్ గారిపై చేసిన ఆరోపణలను కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తీవ్రంగా ఖండించింది. అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్న ప్రకారం, ప్రభుత్వం అవసరాల నిమిత్తం సింగరేణి స్థావర పరిధిలోని కొన్ని భవనాలను ఇతర ప్రభుత్వ విభాగాలకు అప్పగించడం సహజమైన చర్య. ఇప్పటికే పైలట్ కాలనీ హాస్పిటల్ భవనాన్ని జిల్లా కోర్టు సముదాయంగా ఉపయోగించడానికి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరిగింది. అదేవిధంగా, అధికారుల బంగ్లాలు ఉన్న కాలనీలోని క్వార్టర్స్‌ను ఖాళీ చేయించి న్యాయమూర్తుల వసతి కోసం ఇవ్వడం, బంగ్లాల్లో ఉన్న గెస్ట్ హౌస్‌ను మైనారిటీ పాఠశాలకు ఇవ్వడం, మరియు 70కి పైగా క్వార్టర్స్‌ను ప్రభుత్వ అధికారులకు ఇవ్వడం జరిగింది. బార్ అసోసియేషన్ సింగరేణి కమ్యూనిటీ హాల్‌ను డిస్టిక్ కోర్టు కాంప్లెక్స్ కి ఇవ్వాలనే ప్రతిపాదన చేయడం, అంతేకాకుండా దానిపై సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ పై వ్యక్తిగత ఆరోపణలు చేయడం అనుచితమని అసోసి యేషన్ స్పష్టం చేసింది . సింగరేణి భూపాలపల్లి ప్రాంత జనరల్ మేనేజర్ పై చేసిన ఆరోపణలను ఖండిస్తూ, సంస్థ ప్రతిష్టను దెబ్బతీసే విధమైన ఈ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని బార్ అసోసియేషన్‌ను కోరారు. సింగరేణి సంస్థ ఎల్లప్పుడూ ప్రాంతీయ అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల పట్ల కట్టుబడి ఉందని, ఇలాంటి నిరాధార ఆరోపణలు సిబ్బందిలో నిరుత్సాహం కలిగించే అవకాశముందని పేర్కొంది.

# అడ్వకేట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కనకం రమేష్



**స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 29 (జనంసాక్షి) :** తెలంగాణ 33 జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు అందరుకలిసి అడ్వకేట్ ఫెడరేషన్ ఎన్నికలు నిర్వ హించడం జరిగింది. ఈ ఎన్నికల్లో స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు కు చెందిన స్టేషన్ ఘన్పూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది కనకం రమేష్‌ని అడ్వకేట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అడ్వకేట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనకం రమేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన వివిధ జిల్లాల న్యాయవాదులకు, ముఖ్యంగా స్టేషన్ఘన్పూర్ న్యాయవాదులకు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. న్యాయవాదుల ఆరోగ్య సంక్షేమం కోసం, రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులపై జరుగుతున్న దాడులపై దృష్టిలో ఉంచుకొని న్యాయ వాదుల రక్షణ చట్టం అమల్లోకి తీసుకురావడానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. జూనియర్ న్యాయవా దులకు స్ట పాండ్ వచ్చేవిధంగా కృషిచేస్తానని, నూతన నోటరీ నియామకం జరిగే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి అమలు జరిగే విధంగా న్యాయవాదుల సంక్షేమంకోసం కృషి చేస్తానని తెలిపారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్



**బచ్చన్నపేట అక్టోబర్ 29 (జనంసాక్షి):** వాతావరణ శాఖ తెలిపిన ప్రకారం రా నున్న మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున మండల ప్రజలు అప్ర మత్తం గా ఉండాలని ఆలింపూర్ మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ మసూద్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాతవి లేదా పెంకుటి ల్లలో ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలని అదేవి దంగా కరెంటు స్తంభాలకు విద్యుత్ తీగల కు దూరంగా ఉండాలి ముఖ్యంగా రైతులు కల్లాలలో వడ్లు తడవకుండా టార్పాలిన్ కప్పి ఉంచుకోవాలి వరి కోతలను వర్షాలు తగ్గేవర కు వాయిదా వేసుకోవాలి గ్రామాలలో వర్షాల కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున దవఖానాలలో ఆరోగ్య ఉప కేంద్రాలలో డాక్టర్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అందుబాటులో ఉండాలన్నారు. గ్రామాలలో గ్రామ కార్యదర్శిలు అందుబాటులో ఉంటూ సమాచారాన్ని పై అధికారులకు వెంట వెంటనే తెలియజేయలని అన్నారు.

## ఉరివేసుకొని యువకుడు మృతి

**కాసిపేట అక్టోబర్ 29 (జనంసాక్షి):** దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్ది మాడ గ్రామంలో గంగు భాయ్ తన కుమారుడు సాయి కుమార్ (20)తో కలిసి ఉంటుంది. స్థానిక మెకానిక్ షాప్‌లో సాయి కుమార్ పని చేస్తున్నాడు. గత కొంతకాలంగా బైక్ కొనియాలని కోరుతున్నాడని, నిన్న అనగా మంగళవారం రాత్రి ఇంటికి మద్యం మత్తులో వచ్చి బైక్ కొనివ్వాలని కోరాడు. నగదు లేదని చెప్పడంతో నన్ను బయటికి వెళ్లగొట్టి కుమారుడు ఇంట్లో పడుకున్నాడు. బయట పడుకున్న నేను ఉదయం లేసి ఇంటి తలుపులు తీయకపోవడంతో కిటికీ లో నుంచి చూడగా ఉరి వేసుకొని ఉన్నాడని. కేకలు వేయడంతో పక్క ఇంటి వాళ్ళు వచ్చి తలుపులు తీసి లోపలికి వెళ్లి చూడగా అప్పటికే కుమారుడు సాయి కుమార్ మృతి చెందాడని తల్లి గంగు భాయ్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దేవాపూర్ ఎస్ ఐ గంగారాం తెలిపారు.

## నేడు జిల్లాలోని విద్యాసంస్థలకు సెలవు

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- భారీ వర్షాల పరిస్థితులపై అధికారులతో కలెక్టర్ స్నేహ శబరీష్ సమీక్ష



**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 25 (జనంసాక్షి) :** హనుమకొండ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురు స్తున్న కారణంగా జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉం డాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పరిస్థితిపై జిల్లా అధికారులతో కలెక్టర్ టెలీ కా న్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో వరద పరిస్థితు లపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మొంథా తుఫాను కార ణంగా భారీ వర్షాలు ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ జిల్లాలోని వర్ష ప్రభావం స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. భారీ వర్షాల పరిస్థితులపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రాణ, ఆస్తి నష్టాలు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు. జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో వర్ష ప్రభావం, పరిస్థితి గురించి ఎప్పటి కప్పు డు తెలియ జేయాల న్నారు. ఎడతెరిపి లేకుండా మరిన్ని రోజులపాటు భారీ వర్షా లు ఉన్న నేపథ్యంలో అధికారులు విధినిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ ఎలా ంటి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు. తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నందున పాఠశాలలు, కళాశాలలకు గురువారం సెలవును ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తహసిల్దార్ ముప్పుకృష్ణ



**నల్లబెల్లి, అక్టోబర్ 29 (జనంసాక్షి):** భారీ వర్షాల కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ ముప్పుకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసరమైతేనే తప్ప ప్రజలు ఇంటి నుండి బయటకు రావద్దని అన్నారు. శిథిలావస్థలో ఉన్న, పాత గోడలు ఉన్న ఇండ్లల్లో ప్రజలు ఉండకుండా సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని తెలిపారు. కరెంట్ స్తంభాలను, వైర్లను, ట్రాన్స్ ఫార్మర్లను తాకవద్దని సూచించారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, చెరువుల వద్దకు పోవద్దని తెలిపారు.వ్యవసాయ పనుల కోసం రైతులు పొలాల వద్దకు వెళ్లవద్దని సూచించారు.

## ప్రజలు జాగ్రత్తగా ఉండండి

- అత్యవసరం అయితేనే బయటకు రావాలి
- అధికారులు అందరు అప్రమత్తం గా ఉండండి
- ఎలాంటి నష్టం రావద్దు
- గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అందరూ డ్యూటీ లో ఉండాలి
- సెలవులు రద్దు
- కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ ప్రతినిధి, అక్టోబర్ 29(జనంసాక్షి):** భారీ వర్షాల నేపథ్యంలో. ..జిల్లా లో చేపట్టాలిసిన చర్యల గురించి... అదనపు కలెక్టర్ లు, డీసీపీ,ఆర్డీ వో లు, ఏసీపీ లు, మున్సిపల్ కమిషనర్ లు, అన్ని శాఖలకు చెందిన జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్షాల నేపథ్యంలో... ఎలాంటి జాగ్రత్త లు తీసుకోవాలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌లి దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వర్షాల వల్ల ఎక్కడ కుడా ప్రాణ, ఆస్తి నష్టం కలగొద్దన్నారు. లో లెవల్ కాజ్ వే ల వద్ద అధికారులు అప్రమత్తం గా ఉండాలని వాటి మీదుగా..ఎవరు దాటకుండా చూడాలన్నారు. రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికారులు.. వాటర్ లెవల్ మానటరింగ్ చేస్తూ... పర్యవేక్షణ చేయాల న్నారు. చేపల వేట కు కుడా ఎవరు వెళ్ళకూడదన్నారు. మున్సిపాలిటీ లలో కుడా...లో లెవల్ కాలనీ లో తగు జాగ్రత్త లు తీసుకోవాలని.... శానిటేషన్ పనులు జరుగుతు ఉండాలని.. లోతట్టు ప్రాంతాల ఇళ్ల లోకి వాటర్ పోకుండా... ముందస్తు చర్యలు తీసుకువాలన్నారు. శిలవస్థ భవనాల్లో ప్రజ లు ఉండకుండా చూడా లని,ఆ చుట్టూ పక్కల కుడా ఎవరు వెళ్లకుండా అవగాహన పరచాల ని...దగ్గర లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు తెలియ జేయాలన్నారు. వైద్య పరంగా కుడా అధికారులు అప్రమత్తం గా ఉండాలని, 24 గంటలు మెడికల్ అధికారులు ఆసు పత్రుల్లో అందుబాటులో ఉండాల న్నారు. వచ్చే రెండు రోజుల వరకు ఎవరికి సెల వులు లేవని.... అందరూ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. ఇరిగేషన్ కి సంబంధించి...చెరువులు నిండినట్లయి తే.. అవి తెగ కుండా పర్యవేక్షణ చేయా లనీ... విద్యుత్ కి సంబంధించి.... ఏదై నా కరెంట్ పోల్, ట్రాన్స్ఫార్మర్ లు రిపేర్ వస్తే... శాఖ కి సంబంధించిన వారే అట్టి మరమ్మత్తు లు చేపట్టాలన్నారు. తాగు నీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ చేస్తూ ఉండాలన్నారు. వర్షాల నేపథ్యంలో. వరి కోతలు చేయకుండా.... రైతులకు అవగాహన కల్పిం చాలని... ఆల్రెడీ ఉన్న ధాన్యం తడవకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకో వాలన్నారు.అన్ని శాఖల అధికారులు సమ న్వయ ముగా పని చేయాల నీ....క్షేత్ర స్థాయిలో ప్రతి శాఖ అధికారి అందుబాటులో ఉంటు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల న్నారు.వర్షం ఎక్కువ అవుతే..... అవసరమైన చోట ఆ ప్రాంత పాఠశాల కు మాత్రమే సెలవు ఇవ్వాలని...

స్కూల్ కి వచ్చిన విద్యార్థులు జాగ్రత్తగా ఇంటికి వెళ్లేలా చూడాలన్నారు. జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో... అత్యవసర పరిస్థితులు ఎదు రైన వెంటనే స్పందించేందుకు కలెక్టరే ట్‌లో కంట్రోల్ రూమ్ 24/7 పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, ర హదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదు రైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్‌కు 9052308621 సమాచారం అందించాలాన్నారు .అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్ కుమార్



**భూపాలపల్లి, అక్టోబర్ 29 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ కు ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతి పత్రాన్ని సమర్పిం చారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతకు.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా శ్రీ చైతన్య పాఠశాలను నడిపిస్తున్నారని అన్నారు. శ్రీ చైతన్య పాఠశాలలో ఫీజులు కట్టని విద్యార్థులను గంటల తరబడి క్లాస్ రూమ్ ముందు నిలబెట్టుతున్నారని, వారికి ఎటువంటి పరీక్షలకు అనుమతిం చకుండా విద్యార్థులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ క్వాలిఫై టీచర్లు లేకుండా డిగ్రీలు పూర్తయిన వారితో చదువు చెప్పిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు చదువు చెప్పాలంటే తప్పకుండా ఉపాధ్యాయునికి బిఈడి పూర్తయి ఉండా లని నిబంధన శ్రీ చైతన్య పాఠశాల పాటించడం లేదని అన్నారు. వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారులు పాఠశాలను తనిఖీ చేసి ఫీజుల పేరుతో విద్యార్థులను ఇబ్బంది గురి చేస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను వెంటనే సీజ్ చేయాలని ప్రవీణ్ డిమాండ్ చేశారు. బుక్స్ యూనిఫామ్ ఇతర పేర్ల మీద అనేక వాసులకు పాల్పడుతున్నారని ఈ దోపిడిని అరికట్టాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులకు ఉందని గుర్తు చేశారు. శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, ఎండి అలీమ్ పాషా, అజయ్, హైమద్, నవీన్ పాల్గొన్నారు.

## పంట నష్టం పై పరిహారం అందేల చర్యలు

డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్



**కాసిపేట అక్టోబర్ 29 (జనంసాక్షి):** పంట నష్టం పై అధికారులకు నివేదిక పంపించి నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్ అన్నారు.బుధవారం కాసిపేట మండలంలోని ముత్యంపల్లి సెక్షన్ పరిధిలోని మల్కేపల్లి, తాటిగూడ గ్రామాలలో, ముత్యంపల్లి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో అడవి పందుల వలన జరిగే పంట నష్టం పై వ్యవసాయ శాఖ అధికారులు, పంచాయతీ సెక్రెటరీ, రెవెన్యూ అధికారులతో కలిసి రైతుల యొక్క పంట నష్టం పై అధికారులు పంచనామ నిర్వహించి పంట నష్టం అంచనా వేసినట్లు అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అటవీ జంతువుల వలన ఎలాంటి ఇబ్బంది కలిగిన, అటవీ శాఖ అధికారులకు వెంటనే తెలియజేయాలని పంట నష్టం గురించి, పై అధికారులకు నివేదిక పంపించి పంట నష్టపరిహారం వచ్చేలా చూస్తామని అధికారులు భరోసా ఇవ్వడం జరిగింది . అటవీ పందుల నుండి పంట రక్షణ కోసం సోలార్, పాతబడిన చీరలను చుట్టు కట్టడం, చిన్నచిన్న వెంట్రుకలను చేను చుట్టూ వేయడం చేను చుట్టూ సుతిలితాడుకు సల్ఫర్ పూయడం, టపాకాయలు కాల్చడం ఇలాంటి చిన్న చిన్న చిట్కాలను అధికారులు తెలియజేశారు ఈ సర్వేలో మండల వ్యవసాయ శాఖ అధికారి చల్ల ప్రభాకర్ , బీట్ ఆఫీసర్ శ్రీధర్ ఏఈఓ సంధ్యారాణి రైతులు రమేష్, కమలాకర్, భీమ్రావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా వరి కొనుగోలు :జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ బ్యూరో,అక్టోబర్ 29 (జనం సాక్షి)జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం లోకేశ్వరం మండలంలోని హావర్గా గ్రామంలో పీఏసీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో తూకపు యంత్రాలు,తేమ యంత్రాలు,ప్యాడీ క్లీనర్స్, టార్పాలిన్లు సరిపడినన్ని అందుబాటులో ఉన్నాయా అని తనిఖీ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలను సమకూర్చాలని సూచించారు.కేంద్రంలో నిర్వాహకుల వివరాలు, మద్దతు ధర,టోల్ ఫ్రీ నంబర్ వివరాలు స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీలు తప్పనిసరిగా ఉంచాలని సూచించారు.టెంట్, త్రాగునీటి వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు .రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగానే రసీదులు జారీ చేయడంతో పాటు,వారి బ్యాంకు వివరాలను సక్రమంగా నమోదు చేసి,పంట రుసుము సకాలంలో రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా చూడాలని సూచించారు.అన్ని రకాల రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు .రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వం పంటకు మద్దతు ధర కల్పిస్తోందని,రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ఇవ్వాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ వ్యాపారులకు అమ్మి నష్టపోవద్దని సూచించారు. ధాన్యాన్ని శుభ్రపరిచి, తగిన తేమ శాతం కలిగిన తర్వాత మాత్రమే తూకానికి ఇవ్వాలన్నారు. వరి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా, టోల్ ఫ్రీ నంబర్ 9182958858 ను సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) కిషోర్ కుమార్,డి సి ఓ నర్సయ్య, జిల్లా పౌర సరఫరా అధికారి రాజేందర్, పౌర సరఫరాల మేనేజర్ సుధాకర్,తహసీల్దార్ భోజన్న,ఎం పి డి ఓ రామకృష్ణ,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఇంజక్షన్ అందుబాటులో ఉంది



## రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జైసింగ్ రాథోడ్

**ఆదిలాబాద్ ప్రతినిధి.( జనంసాక్షి )** : రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందిన రోగి అంశంపై రిమ్స్ డైరెక్టర్ డా. జై సింగ్ రాథోడ్ స్పష్టీకరణ ఇచ్చారు. బుధవారం సాయంత్రం ఆసుపత్రి డైరెక్టర్ ఛాంబర్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బేలా మండలం సదల్పూర్ గ్రామానికి చెందిన టీకం పోతుభాయి అక్టోబర్ 6న రిమ్స్‌లో చేరినట్లు తెలిపారు. రోగిపై అక్టోబర్ 7న సీటీ స్కాన్, 11న ఎంఆర్ఐ పరీక్షలు నిర్వహించామని చెప్పారు. రోగి స్థితిని స్వయంగా పరిశీలించి, మెరుగైన చికిత్స అందించాలంటూ జనరల్ మెడిసిన్ విభాగ వైద్యులకు సూచించినట్లు తెలిపారు. వ్యాధి పూర్తి నిర్ధారణ కోసం కాంట్రాస్ట్ ఎంఆర్ఐ అవసరమని రేడియాలజీ నిపుణులు సూచించగా, ఆ ఇంజక్షన్ సాధారణంగా అరుదుగా ఉపయోగించే ఔషధమని చెప్పారు. ఆ ఔషధం ప్రభుత్వ టెండర్ జాబితాలో లేకపోవడంతో స్థానిక ఔషధ సరఫరా దారులను సంప్రదించగా అందుబాటులో లేదని, అనంతరం హైదరాబాద్‌లోని ఏజెన్సీలను సంప్రదించినప్పటికీ వరుస సెలవుల కారణంగా సరఫరా ఆలస్యమైందని వివరించారు. అయితే మానవతా దృక్పథంతో వెంటనే చర్యలు తీసుకొని ఆ ఔషధం ఆసుపత్రిలో అందుబాటులో ఉండేలా రిమ్స్ యాజమాన్యం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రోగి కుటుంబ సభ్యులకు పరిస్థితి వివరించగా, వారి అభ్యర్థన మేరకు డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. అనంతరం ఔషధం లభ్యమైందని కుటుంబానికి రిమ్స్ యాజమాన్యం సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి స్వయంగా బేలా మండలం సదల్పూర్ గ్రామానికి వెళ్లి రోగి కుటుంబానికి వివరాలు తెలియజేసి, రిమ్స్‌లోనే చికిత్స కొనసాగించవచ్చని సూచించినట్లు డైరెక్టర్ తెలిపారు. సమావేశంలో రిమ్స్ ఆసుపత్రి వైద్యులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సంజోష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పొర శస్త్ర చికిత్స శిబిరం విజయవంతం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ శబరిష్




ఏటూరునాగారం,అక్టోబర్ 29(జనంసాక్షి).10 రోజుల పాటు ములుగు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఉచిత కంటి పొర శస్త్ర చికిత్స శిబిరం విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమాన్ని ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ స్వయంగా సందర్శించి, సేవా కార్యక్రమంలో భాగస్వామ్యమైన సినీనటుడు సంజోష్ ను అభినందించారు.సంజోష్ ఫౌండేషన్, శంకర నేత్రాలయ ఎం ఈ ఎస్ యు హైదరాబాద్ మరియు విజన్ ఇన్ఫోటెక్ ఫౌండేషన్ ఫౌండర్ రాచుపల్లి ఉపేంద్ర సహకారంతో ఈ శిబిరం ఏటూరునాగారం మండలంలోని గిరిజన భవన్ లో నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా ప్రజలు విస్తృతంగా స్పందించగా, సుమారు 1000 మంది ఈ శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్నారు. అందులో 168 మంది రోగులకు విజయవంతంగా శస్త్ర చికిత్సలు నిర్వహించారు.ఈ సందర్భంలో ఎస్పీ శబరిష్ మాట్లాడుతూ, ప్రస్తుతం చాలామంది తమ ఊరిని మరిచిపోతున్న వేళ, సంజోష్ లాంటి యువత తమ ప్రజల కోసం కృషి చేయడం “స్ఫూర్తిదాయకం” అని పేర్కొన్నారు.

ఎస్పీ శంకర నేత్రాలయ వైద్యులను శాలువాలతో సత్కరించగా, ఆశ వర్కర్లకు రూ 15,000 చెక్కును సంజోష్ మరియు రాచుపల్లి ఉపేంద్ర చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవాపథకం ప్రత్యేక శిబిరం ఏర్పాటు



**మహదేవపూర్:అక్టోబర్ 29 (జనంసాక్షి).** ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ పి ఓ. డి రమేష్ ఆధ్వర్యంలో 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తో మహదేవపూర్. బెగ్లూర్, గ్రామాలలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం రోజున జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్. అధ్యాపకులు ఉపాధ్యాయులు. తో పాటు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా పతినిధులు. ఎన్ఎస్ఎస్ వాలంటరీలతో కలిసి మొక్కలు నాటినారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్. ఏ నరసయ్య. సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి. మాజీ ఎంపీపీ రాణి భాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జాతీయసేవా పథకము కార్యక్రమంలో భాగంగా మహదేవపూర్ ,బెగ్లూర్ ,గ్రామాల్లో 50 మందిఎన్ఎస్ఎస్ వాలంటరీలతో ఏడు రోజులు ప్రత్యేక శిబిరము ఏర్పాటు చేసి గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ ఏడు రోజులు నిర్వహిస్తున్నటువంటి హరితహారం. మెడికల్ క్యాంపు. స్వచ్ఛభారత్ పరిసరాల పరిశుభ్రత ఫ్రైడే సర్వే ఓటర్స్.డే ర్యాలీ. పలు రకాలైనటువంటి సేవా కార్యక్రమాలను ఏడు రోజులు నిర్వహిస్తున్నందుకువారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రకాష్ బాబు కాంప్లెక్స్ హెచ్ఎం పురుషోత్తం రెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటకం అశోక్. మాజీ ఎంపీటీసీ పద్మ. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# పత్తి రైతు సంఘం చింతకుంటరామయ్యపల్లి గ్రామ కమిటీ ఎన్నిక



**చిట్యాల, అక్టోబర్ 29( జనం సాక్షి)** : మం డలంలోని చింతకుంట రామయ్య పల్లి గ్రా మంలో పత్తి రైతుల సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా తెలంగాణ రైతుల పత్తి సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చింతల రజనీకాంత్ అతిథిగా హాజరయ్యారు. అనంతరం రజనీకాంత్ మాట్లాడ ుతూ.. జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని కొంత మేరకు వందకు 40 శాతం రుణమాఫీ జరిగింది ఇంకా 60 శాతం రుణమాఫీ కాలేదు తక్షణమే రుణమాఫీ చేయాలని అన్నారు. అది,క భారీ వర్షాల వల్ల పత్తి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 20వేల రూపాయలు ఇవ్వాలి. అన్నారు. వరి పంట కోత దశలో వర్షాలు పడడం వల్ల తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సన్నధాన్యం దొడ్డు ధాన్యం కి బోనస్ ఇవ్వాలని అన్నారు.ఈ సమావేశంలో నూతన కమిటీ గ్రామ కార్యదర్శి బోరగాని రాజు, అధ్యక్షులు గుడిగాల సుమన్, సమ్మయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో లాటికే రాజు, రవీందర్, తదిదారులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ఇద్దరు అరెస్టు , జైలుకు తరలింపు



**గణపురం, అక్టోబర్ 29 (జనం సాక్షి ):** మండలం నగరం పల్లి గ్రామంలో జూన్ 09,2025 న రాత్రి సమయంలో ఆకుల కట్టయ్య ఇంట్లో దొంగతనం జరిగిందని వచ్చిన దరఖాస్తు మేరకు ఘనపురం పోలీస్ స్టేషన్ లో కేసు నంబరు 162/2025 ప్రకారం నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనదని ఎస్సై రేఖ అశోక్ తెలిపారు . ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బుధవారం నేరస్తులైన గుర్రం సౌజన్య, తన తండ్రి గుర్రం శ్రీనివాస్ అనే నిందితులు దొంగ సొత్తు 1.9 గ్రాముల బంగారు ఉంగరం 6 గ్రాములు, బంగారు కమ్మలు బుట్టాలు అమ్మడం కోసం వెళ్తుండగా నగరంపల్లి ధర్మ రావు పేట జంక్షన్ వద్ద పట్టుకుని వారి వద్ద ఉన్న దొంగ సొత్తును పంచుల సమక్షంలో వివరాలను అడగగా ఇట్టి దొంగసొత్తును వాళ్ళ బంధువైన ఆకుల కటయ్య నగరంపల్లి వారి ఇంట్లో నుంచి దొంగలించి ఉన్నామని తెలియపరచి నారు. గతంలో దొంగలించిన సొత్తు 2. తులాల10 బంగారు నెక్లె ను పరకాల కు చెందిన శ్రావణ్ జ్యువలరీ షాప్ ఓనర్ కనుకూరి శ్రావణ్ కు అమ్మినామని ఇప్పుడు కూడా డబ్బులు లేకపోవడంతో మిగిలిన దొంగ సొత్తును అమ్మడం కోసం పరకాల వెళ్తున్నామని తెలి చేశారని ఎస్ఐ అన్నారు. కావున ఇట్టి దొంగ సొత్తును దొంగలించిన వ్యక్తుల పైన దొంగ సొత్తును కొనుగోలు చేసిన వ్యక్తి పైన కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం అయినది అదేవిధంగా వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది ఎస్ఐ అన్నారు.

## వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పరిస్థితులను పర్యవేక్షించిన కమిషనర్ చాహత్ బాజ్ పాయి




**వరంగల్ ఎంజీఎం, అక్టోబర్ 29(జనంసాక్షి):** భారీ వర్షాల దృష్ట్యా బుధవారం బల్దియాలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి కమిషనర్ చాహత్ బాజ్ పాయి, పరిస్థితులను పర్యవేక్షిస్తూ, ఇంజనీరింగ్, శానిటేషన్ శాఖాధికారులు , సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఎక్కడైనా నీట మునిగిన ప్రాంతాలు, మాన్‌హోల్స్ తెరుచుకున్న ప్రాంతాలు, డ్రైనేజ్ అవరోధాలు లాంటి అంశాలను తక్షణమే గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా క్షేత్ర స్థాయిలో సిబ్బంది నిరంతర పహారా విధులు నిర్వహించాలని, అవసరమైతే అత్యవసర సిబ్బంది, యంత్రాంగం సిద్ధంగా ఉంచాలని సూచించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా వర్షపాతం స్థితి, ట్రాఫిక్ అప్‌డేట్స్, ఫీల్డ్ రెస్పాన్స్ టీమ్‌ల పనితీరు వంటి అంశాలను ప్రత్యక్షంగా సమీక్షించారు. ప్రజలు ఎటువంటి సమస్యలను ఎదుర్కొన్నా బల్దియా కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 1980 ద్వారా సమాచారం ఇవ్వాలని, అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని ఆమె తెలిపారు. వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరంలేని ప్రయాణాలు మానుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## మాజీ మంత్రి హరీష్ రావుని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 29 (జనంసాక్షి) :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం పరామర్శించారు. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణించడతో హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలియజేశారు. ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవం తున్ని ప్రార్థించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంట చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, లింగాల ఘనపూర్ మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, బ్రహ్మ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వరదనీరు సునాయాసంగా బయటికెళ్లేలా చర్యలు



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 29 (జనంసాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అండర్ రైల్వే గేట్ 33వ డివిజన్లో ఉన్నటువంటి లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిలవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న స్థానికుల సమస్యను గుర్తించిన వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది బుధవారం జెసిబిల సహాయంతో నీరు నిలవకుండా తగిన ఏర్పాటు చేశారు. అంతే కాకుండా నీట మునగకుండా పలు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతా లకు తరలించారు. తుఫాన్ కారణంగా ప్రజలు నిరంతర అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సంబంధిత ఏరియా మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలకు సూచనలు చేశారు.

## పిహెచ్‌సీలు,సబ్‌సెంటర్‌ల పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ రూరల్,అక్టోబర్ 29 (జనంసాక్షి):** జిల్లాలో ప్రజల కు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు నిర్మా ణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ఉప ఆరోగ్య కేంద్రాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు .బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు స్థానికంగానే వైద్య సేవలు అందేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే కొనసాగుతున్న పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచిం చారు. నిర్మాణ పనుల పురోగతిని రోజువారీగా పర్యవేక్షిం చాలని,పనుల్లో నాణ్యతకు లోటు లేకుండా ఉండాలని ఆదేశించారు. అలాగే,వరద వలన దెబ్బ తిన్న పనుల పురోగతిని కూడా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి ప్రాజెక్ట్ పై పనుల వేగం పెంచాలని సూచించారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ దృష్ట్యా ఈ పనులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఇంజనీరింగ్ శాఖల మధ్య సమన్వయం సాధించి అడ్డంకులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ చందు జాదవ్,ఈఈ ఇరిగేషన్ అనిల్, డిఈ పిఆర్ తుకారార అధికారులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రజలకు నెస్లే సంస్థ

### నిత్యావసర కిట్ల అందజేత




**నిర్మల్ రూరల్,అక్టోబర్ 29 (జనంసాక్షి):** భారీ వర్షాలు,వరదల కారణంగా నష్టపోయిన ప్రజలకు సాయంగా నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను నెస్లే సంస్థ తరఫున జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్లో అందజేశారు. జిల్లాలో వరదల వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు సాయం అందించాలనే ఉద్దేశంతో నెస్లే సంస్థ మొత్తం 600 నిత్యావసర సరుకుల కిట్లను అందజేసిందని కలెక్టర్ తెలిపారు. ఈ కిట్లు వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని కలెక్టర్ అన్నారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన నెస్లే సంస్థ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో నెస్లే సంస్థ మేనేజర్ వసీం అహ్మద్, బోస్కో నెట్ ప్రతినిధి సత్యనారాయణ,ధపాస్ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు అన్ని విద్యా సంస్థలకు సెలవు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** మొంథా తుఫాను ప్రభావం దృష్ట్యా భద్రతా చర్యలలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్ వాడీ కేంద్రాలకు గురువారం(నేడు) సెలవు ప్రకటిం చినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. వాతా వరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకొని విద్యార్థులు, చిన్నారుల భద్రతా చర్యలపై జిల్లాయ ంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని ఆయన పేర్కొన్నారు. అన్ని మండలాల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తమ పరిధిలోని పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు ఈ సమాచా రాన్ని తెలియజేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశిం చారు. తుఫాను పరిస్థితులపై జిల్లా నియంత్రణ కేంద్రం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని, అత్యవసర సందర్భాల్లో వెంటనే సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## మొంథా తుఫాన్ నేపథ్యంలో

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** మెంథా తుఫాన్ నేపథ్యంలో భూపాలపల్లి నియోజకవర్గ, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. ఈ మేరకు బుధవారం భూపాలపల్లి మంజూరునగర్లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఎమ్మెల్యే పేర్కొన్నారు. భారీ వర్షాలు, ఈదురు గాలులు ఉంటాయన్న వాతావరణ శాఖ హెచ్చ రికల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు తక్షణ స్పంద న, సహాయం కోసం జిల్లా యంత్రాంగంతో కలిసి పోలీసు శాఖ సిద్ధంగా ఉం డాలన్నారు. ముఖ్యంగా చెరువులు, వాగులు, వంతెనల వద్ద పోలీసు సిబ్బ ంది ఉండేలా చూసుకోవాలన్నారు. వరదలు, రహదారుల పరిస్థితి, ప్రజ లు చిక్కుకుపోయిన ప్రాంతాలను తెలుసుకునేందుకు డ్రోన్లను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, నీటిపారుదల, విద్యుత్ శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లా యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని, అధికారులు స్థాని కంగా గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

## విద్యుత్ షాక్‌తో నాలుగు గొర్రెలు మృతి



**చిట్యాల అక్టోబర్ 29 (జనంసాక్షి):** మేతకు వెళ్లి ఇంటికి వస్తున్న క్రమంలో విద్యుత్ తీగలు తెగి నాలుగు గొర్రెలు మృతి చెందిన ఘటన బు ధవారం సాయంత్రం మండలంలోని జూకల్ శివారులో చోటుచేసుకుంది.. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ... మండలంలోని చల్లగరిగ గ్రా మానికి చెందిన ఇంచర్ల నాగరా జుకు చేందిన గొర్రెలు మేకలను జూకల్ శివారులో మేతకు వెళ్లి ఇంటికి తీసుకెళుతున్న క్రమం లో ప్రమాదవశాత్తు వర్షాలకు విద్యుత్ తీగ తెగిపడటంతో నాలుగు గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన గొర్రెల విలువ సుమారు 80,వేలు ఉంటుందని బాధి తుడు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

### భార్యకు స్వల్ప గాయాలు



**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 29 (జనంసాక్షి):** రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన వరంగల్ జిల్లాలోని దుగ్గొండి మండలం గిర్నిబావి- నర్సంపేట ప్రధాన రహదారిలో ఉన్న వినాయక రైస్ మిల్ మిల్లు వద్ద బుధవారం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో పీజీ తండకు చెందిన నూనావత్ రాజేందర్ అక్కడికక్కడే మృతి చెందగా మృతుడి భార్య రజితకు స్వల్ప గాయాలైన సంఘటన నెలకొంది. నర్సంపేట వరంగల్ ప్రధాన రహదారిపై ముంతా తుఫాన్ వల్ల భారీ వర్షం కురుస్తుండడంతో మృతుడు రాజేందర్ నర్సంపేటకు వెళ్లి తన భార్యతో తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. ఒకే వైపు నుండి వెళుతున్న ద్విచక్ర వాహనాలు నా గిర్ని బావి వైపు వెళుతున్న మృతుడు మరో ప్రయణికుడు మిల్లు సమీపంలో రోడ్డు క్రాస్ చేస్తున్న సందర్భంగా వాహనాలు అదుపుతప్పి ఢీకొన్నాయి .ఈ సంఘటనలో రాజేందర్ కు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య రజితకు కూడా గాయాలయ్యాయి. వెంటనే దుగ్గొండి ఎస్ఐ రావుల రణధీర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి వచ్చేసి శవ పంచనామ జరిపి నర్సంపేటకు పోస్టుమార్టం నిమిత్తం పంపించారు మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై రణధీర్ రెడ్డి తెలిపారు.

# మొంథా తుఫాన్ బీభత్సం

**జనజీవనం అతలాకుతలం. భారీ నష్టం**
**నిండిన చెరువులు, కుంటలు మునిగిన పంట పొలాలు**
**రైతన్నకు అపార నష్టం**



**పాలకుర్తి, అక్టోబర్ 29 (జనంసాక్షి)** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు (మొందా) తుఫాను ప్రభావంతో అపార నష్టం జరిగింది. మండలంలో రికార్డు స్థాయిలో గూడూరులో 182.5 పాలకుర్తిలో 149.0 వర్షపాతం నమోదు కావడంతో వరద పోటెత్తింది. దీంతో చెరువులు, కుంటలు, వాగులు, వంకలు పొంగిపొర్లాయి. మండలంలోని గూడూరు, వావిలాల తొర్రూరు, బమ్మెర రాఘవాపురం, మల్లంపల్లి, లక్ష్మీనారాయణపురం. అయ్యంగారిపల్లి, ఈరవెన్ను. శాతాపురం. దర్దేపల్లి. గ్రామాల్లో వరి పొలాలు నీటిలో మునిగిపోయాయి. పాలకుర్తిలోని పోతన జూనియర్ కళాశాల రూట్ లోని డ్రైనేజీలు లేకపోవడంతో ఇళ్లలోకి నీరు చేరింది. దీంతో ఇంటిలోని గృహోపకరణలు అక్కరకు రాకుండాపోయాయి. బాధితులు లబోదిబో మంటున్న పరిస్థితి ఉంది. రైతుల పంట పొలాలు 80 శాతం నీట మునిగాయి. బమ్మెర, గూడూరు, మల్లంపల్లి, తొర్రూరు, ఈరవెన్ను, లక్ష్మీనారాయణపురం, వావిలాల గ్రామాల ఊర చెరువులు నిండి పొంగి పొర్లుతున్నాయి. మండల కేంద్రంలోని జనగామ రూట్లోని రహదారిపై రైతులు ఆరబోసిన వరి ధాన్యాం తడిసిపోయింది. వరి కుప్పలపై పరదాలు కప్పినప్పటికి కూడా దాని కింది నుంచి నీరు ప్రవహించి ధాన్యం తడిసి ముద్దయింది. వావిలాలో దొంగరి శ్రీలత ఇల్లు కురుస్తుండడంతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అధికారులు పునరావాసం ఏర్పాటు చేశారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాలకుర్తి, స్టేషన్ఘన్పూర్ ప్రధాన రహదిరిపై నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి మండల కేంద్రంలోని ఎర్రమల్లయ్య కుంటలోకి నీరు రావడంతో అక్కడే గుడిసెలు వేసుకుని నివాసముంటున్న బుడిగజంగాల ఇండ్లు నీటిలో మునిగిపోయాయి. దీంతో అప్రమత్తమైన ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో వారికి బీసీ హాస్టల్లో వారికి పునరావసం కల్పించారు. మండల వ్యాప్తంగా మత్తడి పోస్తున్న చెరువులు కుంటలను తహసిల్దార్ నాగేశ్వర చారి ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. వర్షపు నీరు ఇండ్లలోకి చేరిన చేరిన ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాకేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లు తెగిపోవడంతో పాలకుర్తి కొడకండ్ల, పాలకుర్తి జనగాం, పాలకుర్తి హనుమకొండ, పాలకుర్తి తొర్రూరు రోడ్డు మార్గాలను పోలీసులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి. బందు చేయించారు.

## గర్భిణీలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

### డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు



**నల్లబెల్లి, అక్టోబర్ 29 (జనంసాక్షి):** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గర్భిణీలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికతనికి చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, వైద్య సిబ్బందికి తగిన సలహాలు సూచనలను అందజేశారు. అనంతరం డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. గ్రామాలలోని గర్భిణీల పరిస్థితులను తెలుసుకొని వారికి తగిన జాగ్రత్తలు చెప్పాలన్నారు. వర్షాల కారణంగా అంటువ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఆచార్య, ఎంఎల్ హెచ్ పిఎస్ డాక్టర్ నిఖిల, వైద్య సిబ్బంది కిషన్, రంగారావు పాల్గొన్నారు.

## టీజేఎస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాడిశెట్టి శివకుమార్ ఎన్నిక



**ములుగు,అక్టోబర్29(జనం సాక్షి):** టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఆదేశాల మేరకు టీజేఎస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాడిశెట్టి శివ కుమార్ ని ఎన్నుకోవడం జరిగింది.టీజేఎస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమితులైన మాడిశెట్టి శివకుమార్ మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి నన్ను ములుగు జిల్లా టీజేఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ప్రొఫెసర్ కోదండరాం కి అలాగే టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శీనన్న కు మరియు టీజేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులకు రుణపడి ఉంటానని నాకు అప్పగించిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీని ములుగు జిల్లాలో బలోపేతం చేయడానికి నా వంతు కృషి చేస్తానని పార్టీని ముందుకు తీసుకెళ్తానని చెప్పడం జరిగింది.ప్రజల్లో మమేకం అయి ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తానని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమం లో టీజేఎస్ సీనియర్ నాయకులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం మహా జాతరకు సన్నద్ధం

**విద్యుత్ పనుల పై సమీక్షా**
**ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**



**ములుగు ప్రతినిధి,అక్టోబర్ 29(జనంసాక్షి).** 2026 జనవరి 28 నుండి 31 వరకు జరిగే మహా కుంభమేళాల తలపించే మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందజేయాలని ఆదేశించారు.బుధవారం మేడారం విద్యుత్ పనులపై సమీక్షించి ములుగు జిల్లాలోని ములుగు డివిజన్, ఏటురునాగారం డివిజన్ పరిధిలోని డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, సబ్ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించినారు. ఈ సమీక్షా సమావేశం లో మాట్లాడుతూ కావలసిన సామాగ్రి, మ్యాన్ పవర్ జాతరను ఒక అదృష్టంగా భావించి, మెరుగైన, నాణ్యమైన సరఫరా అందించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని సూచించినారు. అదే విధంగా మేడారం మహా జాతర పనులను పస్రా సబ్ స్టేషన్ నుండి మొదలుకొని నార్లపూర్, కొత్తూరు, తాడ్వాయి, మేడారం న్యూ సబ్ స్టేషన్ మెయిన్ టెంపుల్ ఏరియా ఆర్టీసీ బస్టాండ్ ఏరియా చిలకలగుట్ట ఏరియా మరియు జంపన్న వాగు పరిసరాలను పరిశీలించి అవసరమైన సూచనలు ఇచ్చినారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ఆపరేషన్ టి మధుసూదన్ డైరెక్టర్, వి మోహన్ రావు డైరెక్టర్ (ప్రాడక్ట్స్), చీఫ్ జనరల్ మేనేజర్ రాజు చౌహాన్, ములుగు ఇంచార్జ్ ఎస్సీ మల్సూరు నాయక్, ఎంఆర్టీ కన్స్ట్రక్షన్, సివిల్, ఆపరేషన్ అధికారులు పాల్గొన్నారు .

## అంతర్రాష్ట సరిహద్దు తనిఖీ కేంద్రం ఏర్పాటు

### జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి.వాజేడు




**అక్టోబర్29(జనంసాక్షి)** .బుధవారం వాజేడు మండలము లో ని చెరుకూరు గ్రామము నందు గల అంతర్ రాష్ట్ర సరి హద్దు తనిఖీ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి ప్రారంభించారు.ములుగు జిల్లా కు అను కొని ఉన్న ఛత్తీస్గఢ్ రాష్ట్రము నుండి వరి ధాన్యం మన జిల్లాలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు దళారులు తెచ్చి మద్దతు ధర మరియు బోనస్ పొందకుండా మన రాష్ట్ర రైతులకు మాత్రమే లాభం చేకూరాలని అట్టి రాష్ట్రము నుండి వచ్చే ధాన్యం లారీలను జప్తు చేసి అట్టి దళారులపై చర్య తీసుకోవడం కోసం ఇట్టి తనిఖీ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి.రాంపతి జిల్లా మేనేజర్, పౌర సరఫరాలు, షా ఫైజల్ హుస్సేనీ జిల్లా పౌరసరఫరాల అధికారి, తహసీల్దార్ మరియు డిప్యూటీ తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ అకాల వర్షానికి నాలుగు ఎకరాలు పంట నష్టపోయిన రైతు

**నర్సంపేట. అక్టోబర్ 29( జనం సాక్షి )**నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామ రైతు గాదగోని సుదర్శన్ ప్రభుత్వ ఆదుకోవాలని ఆయన కోరారు బుధవారం వర్షానికి వరి పంట నేలవాలి మునిగి దెబ్బతిని పచ్చి మిర్చి పత్తి పంట చాలా పంట నష్టం జరిగింది ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతు డిమాండ్




## శ్రావణి కుటుంబానికి ప్రభుత్వపరంగా న్యాయం చేస్తాం

### ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 29 (జనం సాక్షి)** గత వారం రోజుల క్రితం మామ సత్తయ్య చేతిలో దారుణంగా హత్యకు గురైన తలండి శ్రావణి కుటుంబానికి ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు హామీ ఇచ్చారు. బుధవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ద హే గాం మండలం గెర్రె గ్రామాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా శ్రావణి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ప్రభుత్వపరంగా శ్రావణ్ కుటుంబీకులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించేందుకు హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ పరంగా అందించే వాటికి కూడా చర్యలు తీసుకుంటున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట తాసిల్దార్ మునవర్షరీఫ్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవంగర మండల ప్రజలకు ఎస్సై ప్రమోద్ కుమార్ విజ్ఞప్తి




**పెద్దవంగర అక్టోబర్ 29(జనం సాక్షి )**మొంథా తుపాన్ తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ప్రమోద్ కుమార్. తెలిపారు బుధవారం మండల వ్యాప్తంగా ఊరు చెరువులు, కుంటలు నిండుకుండాలా ఉన్నాయిచెరువులు మత్తడి పోసే అవకాశం, వాగులు పొంగే పరిస్థితులు ఉన్నాయి.మత్తడి, వాగులుదాటే ప్రయత్నం చేయకండి.రోడ్డుపై వెళ్ళేటప్పుడు గుంతలు గమనించండి.మీరు క్షేమంగా ఉండాలి.పోలీస్ ఉన్నది మీ కోసమే.అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రండి. మీ రక్షణ మా బాధ్యత.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి ఫోన్ చేయండి. ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు..

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లా వ్యాప్తంగా ఎఫ్.ఏ.క్యూ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, వ్యవసాయ, సహకార, రవాణా, గ్రామీణాభివృద్ధి శాఖాధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలు, ఎఫ్.ఏ.క్యూ నిబంధనలను అనుసరించి ధాన్యం కొనుగోలు నిర్వహించాలని సూచించారు. ఈ సీజన్‌లో మొత్తం 44,396 హెక్టార్లలో వరి పంట సాగు జరిగిందని, దాదాపు 1.52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరే అవకాశం ఉన్నందున, గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని అధికారులకు, మిల్లర్లకు సూచించారు. జిల్లాలో సహకార సంఘాలు, డిఆర్డీఏ ద్వారా 204 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నవంబర్ మొదటి వారం నుండి కోతలు ప్రారంభం అవుతున్నందున నిర్దేశించిన ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేసి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి కేంద్రాన్ని పరిశీలించి ఏర్పాట్లపై ధ్రువీకరణ నివేదికలు ఇవ్వాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించేలా తగిన సంఖ్యలో లారీలు అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు తదుపరి తక్షణమే ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడ గన్నిసంచులు, టర్పాలిన్‌లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, ఎఫ్.ఏ.క్యూ నిబంధనలు, కనీస మద్దతు ధర వివరాలతో రెండు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యంలో రాళ్లు, మట్టి గుల్లలు లేకుండా ప్యాడి క్లీనింగ్ మిషన్లతో శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు జరిగిన వెంటనే ఏపీఎంలు, సహకార సంఘాల సీసీలు రైతుల వివరాలను ట్యాబ్‌లో నమోదు చేయాలని, గరిష్టంగా 48 గంటల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదు జమయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకున్నా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అధికారులు సమన్వయం పాటిస్తూ ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై పవర్ పాయింట్ ద్వారా అవగహన కల్పించారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఆదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియానాయక్, వ్యవసాయ అధికారి బాబురావు, డిఆర్ డిఓ బాలకృష్ణ, మిల్లర్లు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు

- **కోసిని డ్యామును పర్యాటక స్థలంగా మార్చేందుకు కృషి**
- **ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు**



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 29 (జనం సాక్షి) :** మత్స్యకారులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు అన్నారు. బుధవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని కోసిని డ్యాం లో చేప పిల్లల ను వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారులకు ఉపాధి కల్పించేందుకు నియోజకవర్గంలోని అన్ని చెరువులు, డ్యాములలో చేప పిల్లలు పెంచుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా కోసిని రిజర్వాయర్ను పర్యాటక స్థలంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేపల పెంపకం అధికారి సాంబశివరావు, ఎంపీడీవో ఉజ్వల కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఈ. ఈ సిద్ధిక్ , పంచాయతీ సెక్రెటరీ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

శిథిలావస్థలో ఉన్న పాఠశాలలు, భవనాలలోని ప్రజలు, విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, విద్య, వైద్య, ప్రణాళిక, వ్యవసాయ, సంక్షేమ శాఖల అధికారులు, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖ ఇంజినీర్లు పాల్గొన్నారు.

### మహిళా సంఘాలలో సిఏ చేతివాటం

సభ్యుల నుండి సమయానుకూలంగా లోన్లు చెల్లించలేదని నెపంతో పెనాల్టీలు కూడా సిఏ వసూలు చేశారని సభ్యుల ఆరోపణ.బ్యాంకులో 22 లక్షలు రూపాయల నిల్వ చూపించాల్సిన ఖాతాలలో నిల్వ మొత్తం లేకపోవడంతో మహిళా సంఘం సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దీనిపై జనం సాక్షి మండల సమాఖ్య అధ్యక్షురాలు వివరణ కోరగా సిఏ మహిళా సంఘం డబ్బులను తన సొంతానికి వాడుకున్న మాట నిజమేనని, మార్చి 1 2026 వరకు నగదును ఖాతాలో జమ చేస్తామని సిఏ హామీ ఇచ్చినట్లు మండల సమాఖ్య అధ్యక్షురాలు తెలిపారు. సదరు సిఏ పై గతంలో కూడా అనేక ఆరోపణలు ఉన్నట్లు సమాచారం.

## వర్షాల దృష్ట్యా ప్రజలు, రైతులు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

సంప్రదించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా మండల అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ముఖ్యంగా తాసిల్దారులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో తిరుగుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. తహసిల్దార్లు, ఎంపీడీవోలు తమ మండల పరిధిలోని లు గ్రామాలు జల మాయమయ్యే ప్రాంతాల్లో ఎటువంటి ఆటంకాలు కలగకుండా పర్యవేక్షిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు.

వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయ్యే అవకాశం ఉంటుందని, కావున రోడ్డు రవాణా విద్యుత్ సరఫరా లో అంతారం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ, విద్యుత్, రోడ్ల భవనాల శాఖ అధికారులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టాలని, మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ, పంచాయితీ శాఖల ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేస్తూ ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేపట్టాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు వారి వారి పరిధిలోని చెరువులను నిత్యం పర్యవేక్షిస్తూ ఏదైనా అత్యవసర మరమ్మతులు ఉన్నచో యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు.

భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా అధికారులు కార్యస్థానంలో ఉంటూ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. పారిశుద్ధ్య ఆరోగ్య సమస్యల పరంగా అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలన్నారు. ఏమైనా అత్యవసర పరిస్థితులు ఉంటే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, వైద్య ఆరోగ్య, ఇరిగేషన్, పంచాయతీ , అగ్నిమాపక ,బల్దియా, కుడా, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు తహసిల్దారులు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో రిటైర్డ్ హెచ్ఎం మృతి



**మంగపేట అక్టోబర్ 29(జనంసాక్షి) :** మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన దిడ్డి కాశీనాథం (85) రిటైర్డ్ హెచ్ఎం మంగళవారం అర్ధరాత్రి గుండెపోటు తో మరణించారు. ఆయన ఉపాధ్యాయుడిగా మొదటి ప్రస్థానం 1962 లో మొదలుకొని వివిధ పాఠశాలలలో విద్యార్థినీ విద్యార్థులకు విద్యను బోధించారు. ఆయన ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థిని విద్యార్థులకు అలాగే సామాజిక సేవా దృక్పథంతో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆయన ఉపాధ్యాయుడి నుండి ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతిని పొందారు. అలా ప్రధానోపాధ్యాయుడిగా తిమ్మంపేట పాఠశాలలో సుదీర్ఘకాలంగా పనిచేసి ఎందరో విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత స్థాయికి చేరే విధంగా వారు ఎనలేనికృషి చేశారు. అనంతరం ఆయన ఉపాధ్యాయ వృత్తి నుండి 1999 వ సంవత్సరంలో పదవి విరమణ పొందారు. బుధవారం ఆయన మరణ వార్త వినగానే ఆయను చివరి చూపు చూసి నివాళులు అర్పించాలని పూర్వ విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అలాగే మండలంలోని వివిధ ఉపాధ్యాయుల సంఘాల ప్రతినిధులు హాజరై ఆయన మృతి పట్ల సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సంఘం నాయకులు మాట్లాడుతూ ఆయన ఏజెన్సీ ప్రాంతాల్లో మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసి విద్యార్థుల దగ్గరకు వెళ్ళి వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారికి విద్యాబుద్ధులు నేర్పి వారి ఎదుగుదలకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు.

## జలమయమైన ఉప్పరపల్లి విద్యుత్ సబ్ స్టేషన్

**చెన్నారావుపేట, అక్టోబర్ 29 (జనం సాక్షి):** మొంత తుఫాన్ ప్రభావంతో కురిసిన ఎడతెరిపిలేని భారీ వర్షంతో మండ లంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ జలమయమైంది. వరద నీరు భారీగా చేరడంతో సబ్ స్టేషన్ లోకి నీళ్లు వచ్చి చేరాయి. అంతేకాక తుఫాన్ ప్రభావం కారణంగా అక్కడక్కడ చెట్లు విరిగిపడడంతో గ్రామాలలో విద్యుత్ సరఫరకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో గ్రామాలలోని ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు.



## తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 29(జనంసాక్షి) :** తుపాను ప్రభావం వల్ల రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తం గా ఉంటూ రైతులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్లు, జిల్లా, మండల స్థాయి అధికారులు, తహసిల్దార్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల... రైతులకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డిఆర్డీఓ సంబందిత శాఖల అధికారులు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. తుపాను ప్రభావం వల్ల రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. రానున్న రెండు రోజుల పాటు వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని ఆదేశించారు.

## బీసీలకు 42 రిజర్వేషన్ 9వ షెడ్యూల్‌లో చేర్చాలి



**భీమదేవరపల్లి:అక్టోబర్ 29 (జనం సాక్షి) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి నైన్త్ షెడ్యూల్‌లో చేర్చాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర శాఖ డిమాండ్ చేసింది. ఈ డిమాండ్ సాధన కోసం రాష్ట్రంలో జరుగుతున్న ఉద్యమానికి తమ పూర్తి మద్దతు ఉందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పాల ప్రకాష్ తెలిపారు. బుధవారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నాటకాల వల్ల ప్రజల్లో అయోమయం నెలకొందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించగా వాటిని వ్యతిరేకిస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం మూలంగా ఎన్నికలు వాయిదా పడ్డాయని తెలిపారు. మేము కోరేది న్యాయమైన రిజర్వేషన్,బీసీలకు తగిన వాటా రావాలని మా పోరాటం కొనసాగుతుందన్నారు.

# మొంత తుఫాన్... అతలాకుతలం....!

- ఎడతెరిపిలేని భారీ వర్షం...!
- జలమయమైన గ్రామాలు...
- విరిగిపడిన చెట్లు...
- మత్తల్లు పోస్తున్న చెరువులు, కుంటలు...
- పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు...
- దెబ్బతిన్న పత్తి, మొక్కజొన్న, వరి పంటలు...





చెన్నారావుపేట, అక్టోబర్ 29 (జనం సాక్షి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మొంత తుఫాన్ ఒక్కసారిగా అతలాకుతలం చేసింది. బుధవారం తెల్లవారుజామున నుండి ప్రారంభమైన భారీ వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తూనే ఉంది. వర్షంతో పాటు చల్లని ఈదురు గాలులు వీస్తుండడంతో గ్రామాలలో చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. అక్కడక్కడ రోడ్లకు అడ్డంగా చెట్లు నేలవాలాయి. అంతేకాక గ్రామాలలోని చెరువులు కుంటలు నీటితో నిండుకుండలను తలపిస్తూ మత్తల్లు పోస్తూ పరవళ్ళు తొక్కుతున్నాయి. వాగులు, వంకలు నీటితో ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. అంతేకాక గ్రామాలు నీటితో జలమయమయ్యాయి. ఇళ్లలోకి వరద నీళ్లు వచ్చి చేరాయి. దీంతో ఇళ్లలో ఉన్న ప్రజలు వరద నీటిని బయటికి పంపించడానికి నానా తంటాలు పడ్డారు. అదేవిధంగా రైతులు ఆరుగాలం శ్రమటోడ్చి పండించిన పంటలు చేతికందే సమయానికే మొంత తుఫాన్ నట్టేట ముంచిందని గ్రామాలలోని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి వరి పంటలు నేలవాలాయి. కల్లాలలో ఆరబోసిన మొక్కజొన్నలు తడిసి ముద్దయ్యాయి. మొక్కజొన్న రాశులపై పరదాలు, టార్పాలిన్ షీట్లు కప్పిన ఫలితం లేకుండా పోయింది. ఏరడానికి సిద్ధంగా ఉన్న పత్తి మొత్తం చెట్ల పైనే తడిసి ముద్దయింది. తుఫాన్ ప్రభావం వల్ల పత్తి మొత్తం తడిసి నల్లబారిపోయి పనికిరాకుండా పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వ్యవసాయ అధికారులతో నష్టపోయిన పంటలపై సర్వే చేయించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామాలలోని రైతులు వేడుకుంటున్నారు.

## స్వాతంత్ర సమరయోధురాలు కనకమ్మ సేవలు మరవలేనివి

**తొర్రూరు ఏఎంసి చైర్మన్ తిరుపతిరెడ్డి**

తొర్రూరు, అక్టోబర్ 29 (జనం సాక్షి ) : స్వతంత్ర సమరయోధురాలు కమలమ్మ సేవలు మరువలేనివని, ఆమె ఆదర్శ జీవితం గడిపి ప్రజల గుండెల్లో నిలిచారని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాళ్ల పెల్లి బిక్షంగౌడ్ మాతృమూర్తి తాళ్ల పెల్లి కనకమ్మ ఇటీవల మృతి చెందగా బుధవారం డివిజన్ కేంద్రంలోని రాజీవ్ నగర్ లోని వారి స్వగృహంలో బాధిత కుటుంబ సభ్యులను ఏఎంసి చైర్మన్ తిరుపతి రెడ్డి పరామర్శించారు. కనకమ్మ చిత్రపటం వద్ద నివాళి అర్పించారు.బిక్షం గౌడ్ ను ఓదార్చి ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నేళ్లు బతికామన్నది ముఖ్యం కాదని, ఎంతమంది గుండెల్లో స్థానం సంపాదించామన్నది ముఖ్యమని తెలిపారు.ఉన్న ఒక్క జీవితాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,ఆ కోవకు చెందిన మాతృమూర్తి కనకమ్మ అని తెలిపారు.ఆమె భర్త మరణించినా అధైర్య పడకుండా విలువలు,క్రమశిక్షణతో సంతానాన్ని కాపాడి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని కొనియాడారు.అకాల మరణం తీరని లోటు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి,బిజ్జాల వరప్రసాద్, తన్నేరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల్లో 'మోంథా' గుబులు!

**భారీ వర్షాలు రైతులకు తప్పని తిప్పలు**

మల్హర్,అక్టోబర్29(జనంసాక్షి) : మోంథా తుపాను ప్రభావంతో మండల రైతన్నల్లో గుబులు పుట్టిస్తోంది. తుపాను ప్రభావంతో మంగళ, బుధవారం కురిసిన భారీ వర్షానికి చేతికందొచ్చిన వరి, పత్తి పంటలను కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు.ఈదురు గాలులకు పొట్ట దశలో ఉన్న వరి పంటలు నేలవాలాయి. పత్తి పంట చేతికందకుండా వర్షార్పణం అయ్యి పత్తి నల్లబారుతుంది.దీంతో వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు లబోదిబోమంటున్నారు. గురువారం వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలుపడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మత్స్యకారులు, పశువుల కాపరులు, నీటి ప్రవాహ సమీపంలోకి వెళ్లవద్దని తెలిపారు.



## అవయవ దానం అవగాహన

హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 29 (జనం సాక్షి) :హన్మకొండ వాగ్దేవి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో విరాట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవయవ దానం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యశ్ వీరగాని విద్యార్థులకు అవయవ దానం అవసరాన్ని వివరించి, వారితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఆయన ఆహ్వానంతో సుమారు 500 మంది విద్యార్థులు అవయవ దానం కోసం నమోదు చేసుకున్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం యశ్ మాట్లాడుతూ, "అవయవ దానం ప్రాణదానం, ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి" అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రజిన్ కుమార్ కె, వాగ్దేవి మేనేజ్మెంట్ మరియు వాలంటీర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు

## ముంథా తుఫాన్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి
- జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



ములుగు ప్రతినిధి, అక్టోబర్ 29(జనంసాక్షి) : అకాల వర్షాలతో రైతన్నకు తీరని నష్టం, యూరియా కొరత, రైతుబంధు ఆలస్యం సర్కారు సాయం లేక అన్నదాత అరి గోసలు పడుతుంటే అకాల వర్షాలు రైతులకు కన్నీళ్లు మిగిలిస్తున్నాయి అని లక్ష్మణ్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలోని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. చేతి కొచ్చిన పంటలు నీట మునిగి, ఎన్నో ఆశలతో సాగు చేసిన పంటలు నేలపాలవుతుండటంతో రైతన్న గుండె పగిలిపోతోంది అని అన్నారు. ప్రకృతి వైపరీత్యం ఒకవైపు బాధ పెడుతుంటే, ప్రభుత్వాల నుండి సకాలంలో అందాల్సిన సహాయం అందక అన్నదాతలు అరిగోస పడుతున్నారు. రెండు తలల కత్తిలాగా వర్షాలు, ప్రభుత్వాలముంథా తుఫాన్ తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రెండు తలల కత్తిలాగా వర్షాలు, ప్రభుత్వాల నిర్లక్ష్యం ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలు రైతులకు నిజంగా శాపంగా మారాయి. మొంథా వర్షాల వల్ల పత్తి, వరి, మొక్కజొన్న, మిరప వంటి ప్రధాన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వర్షాల వలన కోతకు వచ్చిన ధాన్యం రంగు మారి పంట నేలకు వాలి మొలకెత్తుతోంది. నిన్నమొన్నటి వరకు పెట్టుబడి కోసం అప్పులు చేసి, ఎరువులు, విత్తనాలు కొన్న రైతులు, పంట నష్టం తో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వాలు కూడా సకాలంలో రైతులకు అండగా నిలవలేకపోతున్నాయి. మొంథా వర్షాల వల్ల పత్తి, వరి, మొక్కజొన్న, మిరప వంటి ప్రధాన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వర్షాల వలన కోతకు వచ్చిన ధాన్యం రంగు మారి పంట నేలకు వాలి మొలకెత్తుతోంది.

## ములుగు జిల్లాలో సంజోష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పొర శస్త్ర చికిత్స శిబిరం విజయవంతం..

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి



ములుగు బ్యూరో,అక్టోబర్29(జనం సాక్షి): 10 రోజుల పాటు ములుగు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఉచిత కంటి పొర శస్త్ర చికిత్స శిబిరం విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమాన్ని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి స్వయంగా సందర్శించి,సేవా కార్యక్రమంలో భాగస్వామ్యమైన సినీనటుడు సంజోష్ ను అభినందించారు. సంజోష్ ఫౌండేషన్,శంకర నేత్రాలయ ఎంఈఎస్ఎస్ హైదరాబాద్ మరియు విజన్ ఇన్ఫోటెక్ ఫౌండేషన్ ఫౌండర్ రాచపల్లి ఉపేంద్ర సహకారంతో ఈ శిబిరం ఏటూరునాగారం మండలంలోని గిరిజన భవన్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ప్రజలు విస్తృతంగా స్పందించగా,సుమారు 1000 మంది ఈ శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్నారు.అందులో 168 మంది రోగులకు విజయవంతంగా శస్త్ర చికిత్సలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తన స్వస్థల ప్రజల కోసం సంజోష్ ఇంత విలువైన సేవా కార్యక్రమం చేపట్టడం నిజంగా ప్రశంసనీయం.ప్రస్తుతం చాలామంది తమ ఊరిని మరిచిపోతున్న వేళ సంజోష్ లాంటి యువత తమ ప్రజల కోసం కృషి చేయడం స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు.తదనంతరం ఎస్పీ శంకర నేత్రాలయ వైద్యులను శాలువాలతో సత్కరించి,ఆశ వర్కర్లకు రూ.15,000 చెక్కును సంజోష్ మరియు రాచపల్లి ఉపేంద్ర చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శివం ఉపాధ్యాయ,ఎస్బిఐ ఇన్స్పెక్టర్ శంకర్,సిఐ ఏటూరు నాగారం అనుముల శ్రీనివాస్, ఏటూరు నాగారం ఎస్ఐ రాజ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినులు, మహిళలు సురక్షిత వసతి

**ముల్కనూర్ పోలీసులు రక్షణ...**





భీమదేవరపల్లి, అక్టోబర్ 29(జనం సాక్షి) : భారీ వర్షాల కారణంగా వరద ఉధృతి పెరగడంతో విద్యార్థులు, మహిళలు చిక్కుకుపోయిన ఘటన భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వద్ద చోటుచేసుకుంది. ముల్కనూర్ మోడల్ స్కూల్‌కు చెందిన 11 మంది విద్యార్థినులు, 6 మంది విద్యార్థులు కట్కూర్ రసూల్ ప్రాంతాలకు వెళ్తుండగా కొత్తకొండ నుండి మల్లారం వెళ్లే రహదారిపై వరద నీరు పండుకోవడంతో వారు అక్కడే ఆగిపోయారు.సమాచారం అందుకున్న వెంటనే ముల్కనూర్ ఎస్సై రాజు వెంటనే స్పందించి పోలీసు సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకున్నారు. అనంతరం విద్యార్థులను రక్షించి, సురక్షితంగా వాహనంలో మోడల్ స్కూల్ హాస్టల్‌కు తరలించారు. ఇక కట్కూర్‌కు చెందిన ఆరుగురు మహిళలు కూడా కొత్తకొండలోని వరద నీటిలో చిక్కుకుపోయారు. పోలీసులు, స్థానికుల సహకారంతో వారిని కొత్తకొండ దేవస్థానం వసతి సత్రంలో సురక్షితంగా ఉంచారు. భారీ వర్షాలతో రహదారులు మునిగిపోవడంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## నేడు విద్యా సంస్థలకు సెలవు..

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 29 (జనంసాక్షి): మోంథా తుఫాను కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని యాజమాన్యాల పాఠశాలలకు నేడు (30) గురువారం సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు.

ముంథ తుఫాను కారణంగా వరంగల్ జిల్లాలో వాగులు వంకలు ప్రవహిస్తుండడంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు విద్యార్థులు అసౌకర్యానికి గురి కాకూడదని,ఎవరు ఇబ్బంది పడకూడదని సెలవు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. జిల్లా లో బుధవారం సెలవు ప్రకటించినప్పటికీ తుఫాన్ తీవ్రత వరంగల్ జిల్లాలో ఉండడంతో రెండవ రోజు (గురువారం) అన్ని మండల విద్యాధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు ఈ అత్యవసర సమాచారాన్ని తమ పరిధిలోని పాఠశాలలకు, విద్యార్థులకు, పేరెంట్స్ కు తెలియజేసి తగిన చర్యలు తీసుకోగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.